27–07–2022,
అల్లూరి సీతారామరాజు జిల్లా.

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గంలో గోదావరి వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన సీఎం శ్రీ వైయస్.జగన్.

చింతూరులో హెలీప్యాడ్ వద్ద వరద తీవ్రత, సహాయ చర్యలపై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను పరిశీలించిన సీఎం.

అనంతరం గోదావరి ముంపునకు గురైన కొయగురు గ్రామంలో ప్రజలతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న సీఎం
కొయగురు నుంచి చట్టి వరకు దారిపొడవునా వరద బాధితులను నేరుగా కలుస్తూ.. వారికి భరోసా ఇవ్వడంతో పాటు ప్రభుత్వ సాయంపై స్వయంగా తెలుసుకున్న సీఎం

కొయగురు,చింతూరు
అర్హులైన ప్రతిఒక్కరికీ పరిహరం చెల్లిస్తాం
అందరికీ న్యాయం చేస్తాం
మీరు చేసిన త్యాగంతోనే రాష్ట్రానికి మంచి జరుగుతోంది.
కేంద్రంపై గట్టి ఒత్తిడి తెస్తాం
త్వరితగతిన ఇళ్లు పూర్తి చేస్తాం
అందరికీ పూర్తి పరిహారం అందించిన తర్వాతనే తరలిస్తాం

వరద బాధితులకు సీఎం జగన్ ఆత్మీయ పలకరింపు
దారిపొడువునా బాధితులతో ముచ్చటిస్తూ... వారికి భరోసా కల్పించిన వైయస్ జగన్
నాలుగు ముంపు మండలాలు (చింతూరు, వీఆర్ పురం, కూనవరం, ఎటపాక)  రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించిన సీఎం
నష్టపోయిన ప్రతి ఇంటికీ, పంటకూ పరిహారం ఇస్తామని స్పష్టీకరణ
ఎవరూ ఆందోళన చెందాల్సిన పని లేదని హామీ
మనది ఎలా ఎగ్గొట్టాలన్న ప్రభుత్వం కాదు.. ఎలా ఇప్పించాలని ఆలోచించే ప్రభుత్వం:
ముంపు సమయంలో వరద బాధితులను ఆదుకోవడంలో సమర్ధవంతంగా పనిచేసిన అధికారులు, సచివాలయ సిబ్బందికి కృతజ్ఞతలు
ముంపు ప్రాంతాల పర్యటనలో సీఎం శ్రీ వైయస్.జగన్.

ఈ సందర్భంగా సీఎం శ్రీ వైయస్.జగన్ ఏమన్నారంటే....

20 రోజులుగా కలెక్టర్ నాలుగుమండలాల్లోనే ఉన్నారు. గతంలో ఇద్దరు కలెక్టర్లు, ఇద్దరు జేసీలు ఉండేవారు. ఈ రోజు వ్యవస్ధలో ఎంతో మార్పు వచ్చింది. ఇప్పుడు 6 మంది కలెక్టర్లు, జేసీలు, ఎస్పీలు ఉన్నారు. వీరికి తోడుగా వాలంటీర్లు ఉన్నారు. ఏ  ఒక్కరికీ సాయం అందలేదన్న పరిస్ధితి లేదు.
మీకు ఇప్పటికే 25 కేజీల బియ్యంతో సహా ప్రభుత్వం ఇచ్చిన నిత్యావసరాలు అందరికీ అందాయా ? లేదా  . ఈ స్ధాయిలో పారదర్శకంగా ఎప్పుడూ గతంలో జరగలేదు.

ఇంతగా ఈ నలుగుమండలాలకి ఇబ్బంది వస్తే.. వీటికోసమే కలెక్టర్ ఇక్కడే తిష్టవేసి, ప్రతి మండలంలోనూ, ఊరులోను ఎవరికీ ఎటువంటి ఇబ్బంది రాకుండా చూశారు. కలెక్టర్లు, అధికారులు,

సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, ఇతర అధికారులకు ప్రజలు, ప్రభుత్వం తరపున నా తరపున మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు.

సాధారణంగా నాయకులు వస్తారు... అది బాగోలేదు.. ఇది బాగోలేదంటూ ఒకరిద్దరు అధికారులను సస్పెండ్ చేసి వెళ్లి పోయే పరిస్థితి. అలా కాకుండా అధికారులకు ఏం వనరులు కావాలో అవి వారి చేతిలో పెట్టి వారికి దిశానిర్దేశం చేశాం. మరలా వారం రోజుల్లో నేను వస్తాను, నేను వచ్చేసరికి ఏ ఇంట్లో కూడా నాకు మంచి జరగలేదని మాట రాకూడదని ఆదేశాలు ఇచ్చాం. ఒక్క ఇంట్లో కూడా మాకు మంచి జరగలేదనే మాట వినబడకుండా తోడుగా నిలబడ్డ అధికారులందరికీ శిరస్సు వంచి నమస్కరిస్తున్నా.

వరద బాధితులందరికీ రేషన్ సరుకులు, కుటుంబానికి రూ.2 వేల సాయం వెనువెంటనే అధికారులు పంపిణీ చేశారు. దీనికి కూడా వారిని అభినందిస్తున్నా. గోదావరి మొదటి ప్రమాద హెచ్చరికను ఉపసంహరించిన నేపథ్యంలో ఇప్పుడు ఎన్యూమరేషన్ ప్రారంభిస్తాం.

ఎవరికి తాటాకు ఇళ్లు, పొలాలు, పంటలు నష్టం జరిగినా బాధపడవద్దు. ఇళ్లకు, పంటలకు నష్టం జరిగిన మేరకు తగిన పరిహారం ఇస్తాం. ఆ విషయం ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. మన ప్రభుత్వం ఎలా ఎగరగొట్టాలని ఆలోచన చేయదు. ఎలా ఇప్పించాలని ఆలోచన చేసే ప్రభుత్వం మనది. ఎవరికి ఏ నష్టం జరిగినా భయపడవద్దు. అది ఇళ్లకు సంబంధించి అయినా.. లేక పంటలకు సంబంధించి అయినా సరే.. ఏ ఒక్కరికీ అన్యాయం జరగదు. సచివాలయ వ్యవస్థ ఉంది. ప్రతి 50 ఇళ్లకు ఒక వాలంటీర్ ఉన్నాడు. ఎవరికి నష్టం జరిగినా వాలంటీర్ పేరు నమోదు చేసుకుని.. మీ గ్రామ సచివాలయంలో జాబితా ప్రదర్శిస్తారు. రెండు వారాల్లోపు గ్రామ సచివాలయాల్లో నష్టపోయినవారి వివరాలతో జాబితాను ప్రదర్శిస్తాము. అప్పటికీ ఆ జాబితాలో ఎవరివైనా పేర్లు లేనట్లయితే.. మరలా వారు తమ పేర్లు నమోదు చేసుకోవచ్చు. అందుకోసం మరో రెండు వారాలు సమయం ఇస్తాం. మరో రెండు వారాల్లో రీవెరిఫికేషన్ చేస్తాం. తరువాత మరో రెండు వారాలు సమయం నాకివ్వండి. మొత్తంగా 8 వారాలు లేదా 2 నెలల్లో ప్రతి ఇంటికి జరిగిన నష్టానికి పరిహారం అందిస్తాం.

ఐటీడీఏ పరిధిలోకి ఉన్నందున పూరి గుడిసెలకు గతంలో ఇచ్చిన రూ.4 వేల నుంచి 10 వేలకు నష్టపరిహారాన్ని పెంచి ఇస్తాం. మంచి మనసుతో, మానవత్వంతో మీ బిడ్డగా, మీ అన్నగా, మీ తమ్ముడిగా ప్రతి అడుగు వేస్తాను. ఇది మీ ప్రభుత్వం, మన ప్రభుత్వం అని గుర్తు పెట్టుకోండి.

పోలవరం ముంపునకు సంబంధించిన అంశాలన్నీ మీకు పూర్తిగా తెలిసినవే. ఆర్అండ్ అర్ ప్యాకేజీ 45.72 అంటే పూర్తి నీటి మట్టం వరకు ప్యాకేజీ ఇవ్వాలంటే మరో 20 వేల కోట్లు అవసరమవుతాయి. దీనిపై రోజూ కేంద్రంతో చర్చలు జరుపుతున్నాం. ఇప్పటికే రూ. 2,900 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేసింది. మాకు చెల్లించండని కేంద్రానికి విజ్ఞప్తి చేస్తున్నాం. పలు దఫాలుగా లేఖలు కూడా రాశాం. ఆ కార్యక్రమం ఒకవైపు జరుగుతూనే ఉంది.

పోలవరం ప్రాజెక్టు పూర్తయినా మనం పూర్తిగా నీళ్లు నింపం. డ్యామ్ భద్రతను దృష్టిలో పెట్టుకుని ఒకేసారి నీళ్లు నింపకూడదని.. కేంద్ర జలవనరుల సంఘం చెబుతోంది. ప్రాజెక్టు పూర్తయిన తర్వాత తొలి సంవత్సరం కొంత నీటిని నింపుతాం, అలా దఫాలుగా మూడేళ్లలో డ్యామ్‌ను నింపుతాం.

ఈ నేపథ్యంలో రిజర్వాయరును పూర్తిగా నీటితో నింపే నాటికి ఏ ఒక్కరికీ నష్టం జరగకుండా.. ప్రతి ఒక్కరికీ మంచి జరిగేలా చూస్తాము. ఆలోపు కేంద్రం నుంచి డబ్బులు వచ్చేలా ఒత్తిడి తీసుకువస్తాం.

కేంద్రం నుంచి ఆ స్థాయిలో డబ్బులు రాకపోతే .. రిజర్వాయరులో నీటిని నింపడం అయినా అపుతాము లేదా మీకు పరిహారం చెల్లించిన తర్వాతే  నీటి పూర్తిగా నింపే కార్యక్రమం చేస్తాం. అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వం నుంచి అయినా పరిహారం చెల్లించే కార్యక్రమం చేస్తాం.

మీ త్యాగంతోనే రాష్ట్రానికి మంచి

మీరు చేసిన త్యాగంతోనే రాష్ట్రానికి మంచి జరుగుతోందని నేను మనస్పూర్తిగా నమ్ముతున్నాను. మీకు అన్యాయం జరగనివ్వను.  మీకు  ఎల్లప్పుడూ తోడుగా ఉంటాను. కేంద్రం నుంచి ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా నిధులు తీసుకుస్తాం.  ఈ ఏడాది సెప్టెంబర్ నాటికి 41.15 లెవెల్ వరకు అందరికీ పీడీఎఫ్ లు చెల్లిస్తాం. మీకివ్వాల్సిన డబ్బులు ఇచ్చి.. నిర్వాసిత కాలనీలకు తరలిస్తాం. ఆ లెవల్ వరకు కచ్చితంగా పూర్తి చేస్తాం.

1986 తర్వాత ఇప్పుడు 36 ఏళ్ల తర్వాత ఇంతటి వరద వచ్చింది. రూ.1000 కోట్లో, రూ.2వేలకోట్లయితే ఇంతగా ఆలోచన చేయను. నేనే చెల్లించేవాడిని. ఇది రూ. 20 వేల కోట్లకు సంబంధించి విషయం అయినందున కేంద్రం సహాయం కూడా మనకు తప్పనిసరి. దీనికి ప్రత్యామ్నాయం కూడా లేదు. 41.15 లెవల్ వరకు మాత్రం సెప్టెంబర్ లోపల అందరి చేతుల్లో డబ్బులు పెట్టి, ఇళ్లలోకి తరలిస్తామని హామీ ఇస్తున్నా.  ఏ ఒక్కరికీ నష్టం జరగకుండా.. ఎవరెవరికి ఎంతెంత పరిహారం చెల్లించాలో మొత్తం పూర్తిగా చెల్లిస్తాం. మిగిలిన దానికి సంబంధించి కేంద్రంపై ఒత్తిడి తీసుకొస్తాం.

వినడానికి.. భరోసా ఇవ్వడానికే వచ్చా..

రాష్ట్ర ప్రభుత్వానికి రూ. 20 వేల కోట్లు ఖర్చు చేసే సామర్థ్యమే ఉంటే మీ గ్రామాలను వెంటనే తరలించే వారం.. మీకు వాస్తవ పరిస్థితులను ఈ విధంగా వివరించాల్సి వచ్చేదే కాదు. కానీ ఇది చిన్నమొత్తం కాదు. మీ తరపున కేంద్రంపై ఒత్తిడి పెట్టే కార్యక్రమం చేస్తున్నాం. ఇళ్లు కట్టించే కార్యక్రమాన్ని వేగవంతం చేస్తా. వాస్తవ పరిస్థితిని వివరిస్తాం. ఏ రోజైనా ఇచ్చేది కాబట్టి.. వీలైనంత త్వరగా ఇప్పించాలని చెపుతాం.

గతంలో దివంగత ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్.రాజశేఖర్ రెడ్డి రూ.1.50 లక్షలు ప్రకటించగా.. వారికి కూడా రూ.5 లక్షలు ఇస్తామని ప్రకటించిన నేపధ్యంలో... బ్యాలెన్స్ డబ్బులు మిగిలిన రూ. 3.5 లక్షలు కూడా ఇచ్చిన తర్వాతే మిమ్మల్ని తరలిస్తాం.  దానికి సంబంధించిన ఇప్పటికే జీవో కూడా జారీ చేశాం. మన చేతిలోని పనే కాబట్టి వాటిని వెంటనే ఇప్పిస్తా.  నాన్నగారి హయాంలో ఎవరైతే  అడుగులు వేశారో...త్యాగం చేశారో వారిని పై స్థానంలో ఉంచుతా.. అందులో మీరు కూడా ఉన్నారు కనుక.. మీకు ఆ రూ.3.5 లక్షలు ఇచ్చిన తర్వాతే షిఫ్ట్ చేస్తాం.

నాలుగు మండలాలు కలిపి కొత్త రెవెన్యూ డివిజన్

కొందరు స్థానిక ప్రజలు, ప్రజా ప్రతినిధులు ముంపు మండలాలైన చింతూరు, వీఆర్ పురం, కూనవరం, ఎటపాక కలిపి ఒక రెవెన్యూ డివిజన్ చేయమని విజ్ఞప్తి చేశారు. దానికి కూడా  ఆమోదం తెలుపుతున్నా.

ఈ గ్రామానికి చెందిన భూమికి పరిహారం విషయమై అడిగారు. ఈ గ్రామం 45 లెవల్లో ఉంది. ఇది కేంద్రం చేతుల్లో ఉంది.  అందరికీ న్యాయం చేసేందుకు కృషి చేస్తాం.

మన ప్రభుత్వం పనిచేస్తున్నంత మానవత్వంతో మరే ప్రభుత్వం పనిచేయలేదు. ఆ స్థాయిలో మనం పనిచేస్తున్నాం. ఎవరికీ అన్యాయం జరగనివ్వమని సీఎం శ్రీ వైయస్.జగన్ భరోసా ఇచ్చారు.

---

27–07–2022,
చింతూరు,అల్లూరి సీతారామరాజు జిల్లా.

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గంలో గోదావరి వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన సీఎం శ్రీ వైయస్.జగన్.

దారిపొడువునా ప్రజలతో మమేకమైన సీఎం
చింతూరు నుంచి చట్టి వరకు ముఖ్యమంత్రికి బారులుతీరి స్వాగతం పలికిన ప్రజలు
వరదసహాయక చర్యలపై నేరుగా ప్రజల నుంచే ఫీడ్ బ్యాక్ తీసుకున్న సీఎం
వరద సాయం అందిందని.. కలెక్టర్ సహా అధికారుల గోదావరి వరదల సహాయక చర్యల్లో వ్యవహరించిన తీరును ప్రశంసించిన వరద ప్రభావిత గ్రామాల ప్రజలు.
వరద సమస్యలతో పాటు పలు ఇతర సమస్యలపైనా సీఎంకు విజ్ఞప్తులు, అర్జీలు.
పలు సమస్యల పరిష్కరానికి అక్కడికక్కడే ఆదేశాలు జారీ చేసిన సీఎం

చింతూరులో హెలీప్యాడ్ వద్ద వరద తీవ్రత, సహాయ చర్యలపై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను పరిశీలించిన సీఎం
సీఎంకు వరద ప్రభావం అనంతర సహాయ చర్యలపై వివరాలందించిన కలెక్టర్
అనంతరం గోదావరి ముంపునకు గురైన కోయగురు గ్రామంలో ప్రజలతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న సీఎం
కొయగురు నుంచి చట్టి వరకు దారిపొడవునా వరద బాధితులను నేరుగా కలుస్తూ.. వారికి భరోసా ఇవ్వడంతో పాటు ప్రభుత్వ సాయంపై స్వయంగా తెలుసుకన్న సీఎం

చట్టిలో వరద ప్రభావిత ప్రజలతో సీఎం ముఖాముఖి.

వరద ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించిన సీఎం
అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరం నియోజకవర్గంలో పర్యటించిన సీఎం

రాజమండ్రి నుంచి ఉదయం హెలీకాప్టర్‌లో బయలుదేరిన సీఎం అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం చింతూరు చేరుకున్నారు. హెలీప్యాడ్ పక్కనే ఏపీ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల ప్రాంగణంలో వరద ప్రభావం, సహాయక చర్యలపై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను పరిశీలించారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, జిల్లా కలెక్టర్, ఇతర అధికారులు సీఎంకు వరద ప్రభావం అనంతర సహాయ చర్యలపై వివరాలందించారు.
విలీన గ్రామాలకు చెందిన ప్రజలు, ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ తాము.. తెలంగాణాలో కలవానుకుంటున్నట్టు చేస్తున్న ప్రచారాన్ని ఖండించారు. ఈ సందర్భంగా సీఎం శ్రీ వైయస్.జగన్ మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని చెప్పారు.

ఎటపాక జడ్పీటీసీ సుస్మిత సీఎం శ్రీ వైయస్.జగన్‌ని కలిసి.. దివంగత నేత స్వర్గీయ వైయస్.రాజశేఖర్ రెడ్డి హయాంలో ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో తాను, తన సోదరి చదువుకున్నామని చెప్పారు. ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటీలో తన సోదరి చదువుకుందని... దివంగత నేత వైయస్సార్ చేసిన మేలుని ఎప్పటికీ మర్చిపోలేమని తెలిపింది. తాను ప్రస్తుతం ఎటపాక జెడ్పీటీసీగా ఉన్నానని తెలిపారు.

ముంపు మండలాలకు సంబంధించి ప్రత్యేక రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని స్ధానిక ప్రజా ప్రతినిధులు కోరగా... ఎటపాక, చింతూరు, పోలవరం, వీఆర్ పురం మండలాలను కలిపి రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు సీఎం సానుకూలంగా స్పందించారు.

అక్కడి నుంచి ముఖ్యమంత్రి శ్రీ వైయస్.జగన్, ఉపముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర, మంత్రి గుడివాడ అమర్నాథ్, స్ధానిక ప్రజా ప్రతినిధులతో కలసి వరద ప్రభావిత ప్రాంతాలకు వెళ్లారు.

తొలుత సీఎం కొయగురులో వరద పరిస్ధితులు, అధికారులు అందించిన సహాయ చర్యలపై మహిళలు, స్ధానికులతో మాట్లాడారు. ప్రభుత్వం ప్రకటించిన సాయం అందిందా ? లేదా? సహాయ శిబిరాల్లో అధికారులు ఎలా చూసుకున్నారు ? అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు.
జిల్లా కలెక్టర్‌ను చూపిస్తూ... గడిచిన 20 రోజులగా కలెక్టర్ ఇక్కడే మీ దగ్గరే ఉన్నాడని.. మీకు అన్ని రకాలుగా సాయం చేశారా ? అని సీఎం ప్రశ్నించారు. ప్రజలను పెద్ద ఎత్తున స్పందిస్తూ.... మునుపెన్నడూ లేని విధంగా ప్రభుత్వం, అధికారులు సాయం చేశారని చెప్పారు.
అనంతరం కోయిగురు నుంచి నిమ్మలగూడెం, చింతూరు, చట్టి గ్రామాలలో దారిపొడవునా ముఖ్యమంత్రి ప్రజలతో మమేకమయ్యారు.

పలుదఫాలుగా బస్సు దిగిన సీఎం నేరుగా మహిళలు, మంపు గ్రామాల ప్రజల వద్ధకు వెళ్లి... వరద పరిస్ధితి, ప్రభుత్వం తీసుకున్న చర్యలు, అధికారులు వ్యవహరించిన తీరుపై నేరుగా మాట్లాడారు.
ముంపు గ్రామాలకు సంబధించి 2008 డిఎస్సీలో ఎంపికైన వారికి పోస్టింగ్ ఇవ్వడం లేదని శ్రీనివాస్ అనే అభ్యర్ధి సీఎం దృష్టికి తీసుకురాగా.. వెంటనే సమస్యను పరిష్కరించాలని సీఎం కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేశారు.
అక్కడి నుంచి చట్టి చేరుకున్న సీఎం గ్రామ ప్రజలుతో సమావేశమయ్యారు. సహాయ చర్యలపై ఆరా తీశారు. వరద తీవ్రత తగ్గిన నేపధ్యంలో నేటినుంచి నష్టంపై ఎన్యూమరేషన్ ప్రారంభమవుతుందని సీఎం తెలిపారు.
తాటాకుల ఇళ్లకు నష్టపరిహారంగా గతంలో రూ.4వేలు ఇస్తే.. ఇప్పుడు దానిని రూ.10వేలు చేశామని ప్రకటించారు.
ఇవాల్టి నుంచి నష్టం అంచనాలు త్వరితగతిన చేపడతారని.. ఎవరైనా మిస్ అయినా మరలా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. మొత్తం ప్రక్రియను ఎనిమిది వారాలు తిరక్కమునుపే పూర్తి చేసి నష్టపోయిన వాటన్నింటికీ పరిహారం అందిస్తామని హామీ ఇచ్చారు. తాను చేయగలిగినదంతా చేస్తానని... మీరు అడగపోయినా మునుపెన్నడూ లేని విధంగా సాయం చేశామని సీఎం తెలిపారు. గతానికి ఇప్పటికీ తేడా ప్రస్ఫుటంకా కనిపిస్తోందన్నారు.

చివరగా సీఎం చట్టి గ్రామం నుంచి చింతూరు హెలీప్యాడ్ వద్ధకు చేరుకుని.. అక్కడ నుంచి హెలీకాప్టర్‌లో ఏలూరు జిల్లా వేలేరు పాడు బయలుదేరి వెళ్లారు.

---

27–07–2022
కన్నాయిగుట్ట, పోలవరం నియోజకవర్గం, ఏలూరు జిల్లా

– ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం, వేలేరుపాడులో వరద బాధిత గ్రామాల్లో సీఎం పర్యటన.
– కన్నాయిగుట్ట, తిరుమలాపురం గ్రామాల్లో సీఎం పర్యటన.
– చింతూరు నుంచి నేరుగా హెలికాప్టర్లో చేరుకున్న సీఎం.
– హెలిపాడ్ వద్ధకు పెద్ద సంఖ్యలో తరలివచ్చిన ప్రజలు.
– వారికి అభివాదం చేస్తూ ముందుకు సాగిన సీఎం.

– కన్నాయిగుట్టలో అందర్నీ ఆప్యాయంగా పలకరించిన సీఎం.
– వరద తీవ్రత, సహాయ కార్యక్రమాల్లో యంత్రాంగం పనితీరు తదితర అంశాలపై గ్రామస్తులనుంచి ఫీడ్ బ్యాక్ తీసుకున్న సీఎం.
– కలెక్టర్ సహా అధికార యంత్రాంగం అంతా బాగా పనిచేశారని, గతంలో ముంపు సమయాల్లో ఎప్పుడూ కూడా ఇంతవేగంగా సహాయం అందలేదని, సహాయం అందనివారు ఒక్క కుటుంబం కూడా లేదని సీఎంకు వివరించిన గ్రామస్థులు.
– వాలంటీర్ల పనితీరుపై ప్రశంసలు కురిపించిన గ్రామస్థులు.
– కన్నాయిగుట్టలో వీధులకు ఇరువైపులా తనకోసం వేచి ఉన్న ప్రజలను పలకరించిన సీఎం.
– పెన్షన్ల అందుతున్న తీరు, అమ్మ ఒడి, విద్యాకానుక తదితర అంశాలపై అదే సమయంలో ఫీడ్ బ్యాక్ తీసుకున్న సీఎం.
– ఎలాంటి లోటు రాలేదని, అన్నీ చక్కగా అందుతున్నాయన్న ప్రజలు.
– పలుచోట్ల చిన్నారులను పలకరించిన సీఎం. వారి చదువుకుంటున్న తరగతి, విద్యాకానుకద్వారా అందిన బ్యాగు, బట్టలు తదితర వాటిపై వారినుంచి వివరాలు తెలుసుకున్న సీఎం.
– విద్యాకానుక బాగుందని సంతృప్తి వ్యక్తంచేసిన చిన్నారులు.
– అక్కడనుంచి కాస్త దూరంలో తిరుమలాపురం వద్ద ఏర్పాటు చేసిన ఫొటోఎగ్జిబిషన్‌ను పరిశీలించిన సీఎం.
– వేలేరుపాడు, కుక్కునూరు మండలాల్లో వరద తీవ్రత, సహాయ కార్యక్రమాలపై ఫొటోలను పరిశీలించిన సీఎం.
– తర్వాత గోదావరి వరద తీవ్రతను స్వయంగా పరిశీలించిన సీఎం.
– అక్కడే వరద బాధితులతో మాట్లాడిన సీఎం. వారి నుంచి కూడా ఫీడ్ బ్యాక్ తీసుకున్న సీఎం.
– ఇది ముగిసిన తర్వాత హెలికాప్టర్లో నేరుగా విజయవాడ చేరుకున్న సీఎం.
-----------------------------------------------------------------------------------------------------------

27–07–2022
కన్నాయిగుట్ట, తిరుమలాపురం
వేలేరుపాడు మండలం
పోలవరం నియోజకవర్గం, ఏలూరు జిల్లా

ఆర్ అండ్ ఆర్ చెల్లించాకే నిర్వాసితుల తరలింపు
చెల్లింపులు చేసిన ప్రాంతాల మేరకే నీటి నిల్వ
నిర్వాసితులకు ముఖ్యమంత్రి విస్పష్టహామీ
కేంద్రం ఇచ్చేలోగా 41.15 మీటర్ల స్థాయి వరకూ ఉన్న నిర్వాసితులకు రాష్ట్ర ప్రభుత్వంనుంచే చెల్లింపులు
ప్రాజెక్టు ఆలస్యంకాకుండా, ముంపు ప్రమాదం లేకుండా చేయడానికి అడుగులు ముందుకేస్తున్నాం
పోలవరం ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నింపాలంటే కేంద్రం సహాయం తప్పనిసరి
మరోసారి ప్రధానిని కలిసి పరిస్థితులను వివరిస్తా
ఆలస్యంకాకుండా పోలవరం నిధులకోసం ఒత్తిడి తెస్తా
నిర్వాసితులతో సీఎం

తిరుమలాపురం వద్ద నిర్వాసిత గ్రామాల ప్రజలతో మాట్లాడిన సీఎం.
సీఎం ఏమన్నారంటే:

– వరద వచ్చినప్పుడు లేదా వైపరీత్యాలు వచ్చినప్పుడు ఇంత పారదర్శకంగా, ఈస్థాయిలో ఎప్పుడూ జరగలేదు.
ఏకంగా కలెక్టర్లే ఇక్కడ తిష్టవేశారు.

గతంలో తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాలు ఉండేవి. ఇద్దరే కలెక్టర్లు ఉండేవారు.
ఇప్పుడు ఆరుగురు కలెక్టర్లు, ఆరుగురు జేసీలు ఉన్నారు.
దీనికి తోడు గ్రామ సచివాలయం, వాలంటీర్ వ్యవస్థకూడా అందుబాటులో ఉంది.
అందర్నీకూడా సహాయ కార్యక్రమాలకోసం మోహరించాం.
ఎవ్వరికీ మిస్‌కాకూడదనే తపన, తాపత్రయంతో పనిచేశారు.
పార్టీకి సంబంధించిన కార్యకర్తలు కూడా సహాయ కార్యక్రమాల్లో మమేకం అయ్యారు.
ఎవ్వరిని అడిగినా సరే మాకు 25 కేజీల రేషన్‌తో పాటు రావాల్సినవన్నీ వచ్చాయని చెప్పారు.
వీటితోపాటు ప్రతి కుటుంబానికి కూడా రూ.2వేల చొప్పున అందాయి అని సగర్వంగా చెప్పుకునేలా ఒక వ్యవస్థ ఇప్పుడు పనిచేస్తోంది.
ఇలా గతంలో ఎప్పుడూ కూడా జరగలేదు.
మొదటి ప్రమాద హెచ్చరిక ఉపసంహరించారు కాబట్టి, ఎన్యుమరేషన్‌కూడా ఇవాళే మొదలుపెట్టమని చెప్పాం:
పంటనష్టం జరిగినా, ఇంటికి నష్టం చోటుచేసుకున్నా.. వారికి పరిహారం చెల్లిస్తాం.
తాటాకు ఇళ్లు ధ్వంసమైతే పరిహారం నిబంధనల ప్రకారం రూ.4వేలు ఉంటే.. దాన్ని రూ.10వేలకు పెంచాం.
పారదర్శకంగా ఎన్యుమరేషన్ చేయమని చెప్పాం.
ఎన్యుమరేషన్‌ను 14 రోజుల్లో పూర్తిచేయమని చెప్పాం.
ఇది చేసిన తర్వాత జాబితాను గ్రామ సచివాలయాల్లో సామాజిక తనిఖీకోసం ప్రదర్శిస్తారు.
ఎవరి పేరు అయినా పొరపాటున లిస్టులో లేకపోతే వాళ్లు 14 రోజుల్లో దరఖాస్తు చేసుకునే అవకాశం కూడా ఉంటుంది.
దీనితర్వాత తదుపరి 14 రోజుల్లో రీ వెరిఫికేషన్‌చేసి తుది జాబితా పెడతారు.
మొత్తంగా 6 వారాల్లో తుది జాబితా తయారు అవుతుంది.
ఇది జరిగిన తర్వాత 2 వారాలు నాకు సమయం ఇవ్వండి, జరిగిన నష్టానికి పరిహారం ఇస్తాం.
సీజన్‌లో నష్టం జరిగితే, అదే సీజన్ ముగియకముందే వారికి ఇన్‌పుట్‌సబ్సిడీ రూపంలో అండగా నిలబడతాం.

వీలైనంత త్వరగా ఆర్ అండ్ ఆర్ అమలు చేయాలన్న భావనలో ఇక్కడవారంతా ఉన్నారు.
నిర్వాసితులవుతున్న వారందరికీ కూడా వినయపూర్వకంగా కొన్ని విషయాలను చెప్పలుచుకున్నాను.
తప్పనిసరిగా ఈ విషయాలను ప్రతి ఒక్కరూ కూడా మనసులో పెట్టుకోవాలని కోరుతున్నాను.
పోలవరం ప్రాజెక్టును పూర్తిస్థాయిలో అంటే 45.72 మీటర్ల
స్థాయివరకూ నీటిని నింపాలి అంటే కేవలం ఆర్ అండ్ ఆర్‌కే దాదాపుగా మరో రూ.20 వేల కోట్ల వరకూ ఖర్చు అవుతుంది.
రూ. 500 కోట్లో, రూ.1000 కోట్లో, లేకపోతే రూ.2వేల కోట్లో అయితే కేంద్రం ఇచ్చినా ఇవ్వకపోయినా, ఒకవేళ చెల్లింపులు కేంద్రం ఆలస్యంచేసినా, మన ప్రభుత్వమే సొంతంగా ఆర్ అండ్ ఆర్ ఇచ్చేసేది.
ఒకేసారి రూ. 20వేల కోట్లు ఇవ్వాలంటే.. జగన్‌కూడా సరిపోవడం లేదు. (రాష్ట్ర ప్రభుత్వం సరిపోవడంలేదు)

అందుకనే కేంద్రం నుంచి వచ్చే సహాయంపైన తప్పకుండా ఆధారపడాల్సిన పరిస్థితి.
అందుకనే కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చి, కేంద్రం ద్వారా సహాయం పొందడానికి అన్నిరకాలుగా ప్రయత్నంచేస్తున్నాం.

ఈ సెప్టెంబరు కల్లా పోలవరం ప్రాజెక్టు 41.15 మీటర్లు స్థాయివరకూ నిర్వాసితులు ఎవ్వరినీ కూడా విడిచిపెట్టకుండా అందరికీ ఆర్ అండ్ ఆర్ రాష్ట్ర ప్రభుత్వం నుంచే ఇస్తాం.
ఈమేరకు కేంద్రం నుంచి వచ్చే నిధులు ఆలస్యం అయినాకూడా చేస్తాం.
ఇప్పటికే పోలవరం ప్రాజెక్టుకోసం రాష్ట్ర ప్రభుత్వం ఖర్చుచేసిన రూ.2900 కోట్ల రూపాయలను కేంద్రం చెల్లించాల్సి ఉంది.
కాని ఇక్కడ రివర్స్ పరిస్థితులు కనిపిస్తున్నాయి.
సాధారణంగా అయితే కేంద్రం మనకు డబ్బు ఇస్తే.. ప్రాజెక్టు నిర్మాణం కోసం ఆడబ్బును మనం ఖర్చుచేయాల్సి ఉంటుంది. కాని అలాకాకుండా.., రాష్ట్ర ప్రభుత్వమే సొంతంగా రూ.2900 కోట్లు ఖర్చుచేసింది. ఆడబ్బును కేంద్రం నుంచి ఇప్పించుకోవడంకోసం చాలాచాలా కష్టపడాల్సి వస్తోంది.

స్వయంగా నేను ఈ అంశంపై ప్రధానమంత్రిగారిని పలుమార్లు
కలిశాను. దీనిపై కేంద్ర జలవనరులశాఖ, ఆర్థిక మంత్రులను రాష్ట్ర మంత్రులు పలు దఫాలుకలిసి విజ్ఞాపనలు చేశారు. ప్రతినెలాకూడా మిస్‌కాకుండా వారిని కలిసి వినతులు ఇస్తూనే ఉన్నారు.

ఆశించినంత రీతిలో వారినుంచి కదలిక రావడంలేదు. కేంద్రంలో ఆ కదలిక వచ్చేందుకు గట్టిగా ప్రయత్నంచేస్తున్నాం.
కేంద్రం నుంచి రావాల్సిన ఆ రూ.2900 కోట్లు ఆలస్యం అయినా, ఇంకేమైనా జరిగినా సరే.., పోలవరం ప్రాజెక్టు 41.15 మీటర్ల స్థాయి వరకూ సంబంధించిన ఆర్ అండ్ ఆర్‌ను రాష్ట్ర ప్రభుత్వం నుంచి అయినా పూర్తిచేస్తాం.
పోలవరం నిర్వాసితులకు సంబంధించి గతంలో నేను ఒక హామీ ఇచ్చాను.
నాన్నగారి హయాంలో రూ.1.10లక్షల నుంచి రూ.1.5 లక్షల వరకూ ఇచ్చారు. వారికి మరో రూ.3.5 లక్షలు ఇచ్చి మొత్తంగా రూ.5లక్షలు ఇచ్చి ప్రతి ఒక్కరికీ తోడుగా ఉంటాను.
నిర్వాసితులను తరలించే సమయానికి ఆ డబ్బునుకూడా వారిచేతిలో పెడతాను.
పోలవరం ప్రాజెక్టు పూర్తిస్థాయి నిల్వ 45.72మీటర్ల కు చేరుకోవాలంటే మాత్రం కేంద్ర ప్రభుత్వం పూర్తిగా సహకరించాల్సిన అవసరం ఉంది.
దానికోసం కూడా గట్టిగా ప్రయత్నంచేస్తాం.
కేంద్ర ప్రభుత్వానికి గట్టిగా చెప్తాం.
పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా కేంద్రమే ప్రకటించింది.
ఇలా ప్రకటించిన తర్వాత వాళ్లు ఆపగలిగిందికూడా ఏమీ ఉండదు.
ఇవాళ కాకపోయినా రేపైనా కేంద్రం ఇవ్వాల్సి ఉంటుంది.
ఆ ఇచ్చేది ఈరోజే ఇచ్చేస్తే.. ప్రజలు సంతోషంగా ఉంటారన్న విషయాన్ని వారికి అర్థం అయ్యేలా చెప్తాం.
ఆర్ అండ్ ఆర్ ఆలస్యం చేసేకొద్దీ నష్టం కేంద్ర ప్రభుత్వానికే అన్న విషయాన్ని వారికి తెలియజేస్తాం.
ఆలస్యం అయితే ఆర్ అండ్ ఆర్ కింద చెల్లించే మొత్తం పెరుగుతూ పోతుంది.
2013 చట్టం ప్రకారం ఆర్ అండ్ ఆర్‌కోసం జారీచేసే నోటిఫికేషన్ జీవితకాలం కేవలం మూడు సంవత్సరాలు మాత్రమే.
ఈ విషయాలన్నీ కూడా వారికి వివరించి వీలైనంత త్వరగా ఈ సమస్య పరిష్కారం అయ్యేలా చూస్తాం.
పోలవరంలో కేంద్రం పాత్ర చాలా ముఖ్యమైన పాత్ర.

మీ అందరికీ మరో విషయాన్ని స్పష్టంగా చెప్పదలుచుకున్నా..,

ఆర్ అండ్ ఆర్ పరిహారాన్ని ఎంతవరకూ ఇస్తారో, ఆస్థాయివరకే డ్యాంలో నీటిని నింపుతాం. అంతకన్నా ఎక్కువ నింపే పరిస్థితి ఉండదని స్పష్టంచేస్తున్నాం.
ఈ అంశాలను అందరికీ చెప్పాల్సిన అవసరం ఉంది.
ప్రతి పనిని మనం చిత్తశుద్ధితో చేస్తున్నాం.
ఎప్పటికైనా న్యాయం జరక్కుండా ఉండదు.
ప్రధానమంత్రి మోదీగారి అపాయింట్‌మెంట్ అడిగా.
నేను చూసిన పరిస్థితులన్నింటినీ ఆయనకు వివరిస్తా.
ఏరోజైనా ఇవ్వక తప్పదు కదా సర్.. ఇచ్చేదేదో ఇప్పుడే ఇస్తే.. వారంతా సంతోషిస్తారు, నిర్వాసితులు మిమ్మల్నే తలుచుకుంటారనే విషయాన్ని ప్రధానమంత్రికి వివరిస్తా.
బటన్ నొక్కి డీబీటీ ద్వారా నేరుగా ప్రజల ఖతాల్లో ఆయన్నే పంపమని కోరుతా. ఆయన్ని ఒప్పించే ప్రయత్నంచేస్తాను.

ప్రజల విజ్ఞప్తులపై స్పందిస్తూ:
నిర్వాసితులుగా గుర్తించడంలో గత ప్రభుత్వం అనుసరించిన విధానాల్లో లోపాలు ఉంటే వాటిపై తగిన విధంగా చర్యలు తీసుకుంటాను: సీఎం
సర్వే కూడా పూర్తయింది. సర్వేను పరిగణలోకి తీసుకుని ఎవరు ఏ కాంటూరులోకి వస్తారో మళ్లీ పరిశీలన చేస్తాను:
పోలవరం విద్యుత్ ప్రాజెక్టులో నిర్వాసితులకు లోకల్ రిజర్వేషన్ అమలు చేస్తూ ఉపాధికల్పించేలా చూడాలి: సీఎం